నేడు జేఆర్‌సీలో ‘వీ హబ్’ ప్రోగ్రాం

రాయదుర్గం: వీహబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటలకు రాయదుర్గంలోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో ‘వీ హబ్–విమెన్ యాక్సెలరేషన్ ప్రోగ్రామ్, గ్రాస్‌రూట్స్ యూత్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్’ జరగనుంది. రాష్ట్ర ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ధనసరి అనసూయ సీతక్క, పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి, వీహబ్ ఫౌండేషన్ సీఈఓ సీత పాల్గొంటారు.

నేడు డయల్ యువర్ డీఎం

మియాపూర్: ఆర్టీసీ మియాపూర్–1 డిపో పరిధిలో శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ మోహన్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. మియాపూర్–1 డిపో పరిధిలో తిరుపతి, విశాఖపట్నం, గుంటూరు, బెంగుళూర్, భద్రాచలం, విజయవాడ, ఒంగోలు, కడప, అనంతపురం, తాడిపత్రి రూట్‌లలో సూపర్ లగ్జరీ, రాజధాని, లహరి బస్సులు నడుపుతున్నామని తెలిపారు. ఈ ప్రాంతాలకు వెళ్లి వచ్చే ప్రయాణికులు ఈ సర్వీస్‌లపై సమస్యలు సూచనలు, సలహాలను డిపో మేనేజర్ నంబర్ 9959226153కు శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా మియాపూర్–1 డిపో నుండి బస్సు ఆన్–కాంట్రాక్ట్ పద్ధతిన తీర్థయాత్రలకు, వివాహాది శుభకార్యాలకు, సూపర్ లగ్జరీ, రాజధాని, లహరి బస్సులను అద్దెకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

గణేష్‌గడ్డ కిటకిట

సంకష్టహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు



పటాన్‌చెరు టౌన్: గణేష్‌గడ్డ దేవస్థానం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. సంకష్టహర చతుర్థి నేపథ్యంలో నిర్వహించిన పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. స్వామివారికి ఉదయం పంచామృత అభిషేకం ,హోమం చేశారు. ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమం సాగుతోంది.

రోడ్డు భద్రత, ఆర్థిక భద్రత అవసరం



నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

రాయదుర్గం: జీవితం, కుటుంబంను రక్షించడంలో రోడ్డు భద్రత, ఆర్థిక భద్రత రెండూ నాణేనికి రెండు ముఖాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ,సీఈఓ కాస్పరస్ జే.హెచ్ ,క్రోమ్హౌట్ పేర్కొన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ), సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలో భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ రోడ్డుపై జీవితాలను రక్షించగలిగినట్లే, లైఫ్ ఇన్సూరెన్స్ కుటుంబాలకు ఫైనాన్షియల్ హెల్మెట్‌లాగా పనిచేస్తుందన్నారు. 2047 నాటికి అందరికీ ఇన్సూరెన్స్ ప్రయత్నంలో భాగంగా ఆర్థిక భద్రతను అందించడంపై శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఎస్‌సీఎస్‌సీ, ట్రాఫిక్ పోలీసులతో కలిసి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. అనంతరం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నుంచి హెల్మెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. రోడ్డు, భద్రత, రక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సైబరాబాద్ ట్రాఫిక్ అధికారులు, ఎస్‌సీఎస్‌సీ ప్రతినిధులు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

డెంగ్యూ అవగాహన ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

శేరిలింగంపల్లి: జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌లు ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని కోరారు. పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ ఎస్ఈ వెంకటరమణి కిరణ్, ఏఈ తనూజ, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, గోపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం

శేరిలింగంపల్లి: సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలు మెరుగైన వైద్యం పొందే వరమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం నల్లగండ్లలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ ఆదిత్యనగర్‌కు చెందిన బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ రూ.1.50 లక్షల ఎల్ఓసీ అందజేశారు. నాయకులు సాయన్న, రాంచందర్‌యాదవ్, మల్లేష్, రెహమాన్, సుధాకర్, యాదయ్య, కోటేశ్వర్‌రావు, లక్ష్మణ్, రామ్, కృష్ణ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



గచ్చిబౌలి: మంచి అలవాట్లతో ఆరోగ్యంగా ఉండవచ్చని కొండాపూర్ టీజీఎస్‌ఎస్‌పీ 8వ బెటాలియన్ కమాండెంట్ ఎం.రామకృష్ణ అన్నారు. శుక్రవారం కొండాపూర్ బెటాలియన్‌లో సిబ్బందికి డాక్టర్ అగర్వాల్ ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలో నేత్రాలు అతి ముఖ్యమైన, సున్నితమైనవని అన్నారు. కంటి చూపు చూపు కోసం మంచి ఆహార అలవాట్లను పాటించాలన్నారు. పోలీసు ఉద్యోగంలో కంటి చూపు ముఖ్యమని నిత్యం వ్యాయాయం చేసి బీపీ, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలని సూచించారు. బెటాలియన్, సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ బి.వి.రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్లు ఎస్.రాంబాబు, పార్థసారథిరెడ్డి, నాగభూషణం, యూనిట్ డా. జ్యోతిబా పూలే, అగర్వాల్ ఐ ఆస్పత్రి డాక్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గచ్చిబౌలి: మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గచ్చిబౌలి ఏఈ వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఖాజాగూడ మెయిన్‌రోడ్, ఏపీ అట్లాంటిక్ అపార్ట్‌మెంట్స్, వీకర్ సెక్షన్ కాలనీ, ఖాజాగూడ విలేజ్, ఓక్రిడ్జ్ స్కూల్, సాయి ఐశ్వర్య కాలనీ, ఘనశ్యామ్, నిహారిక రెసిడెన్సీ, సాయి వైభవ్ కాలనీ, అశోక్ బిల్డర్స్ ఫైర్‌స్టేషన్, జర్నలిస్ట్ కాలనీ, 60 యార్డ్స్, ఇందిరానగర్, ఓల్డ్ గచ్చిబౌలి, సెంట్రల్‌మాల్, జేవీ కాలనీ, అంబిక సూపర్‌మార్కెట్, పెద్దమ్మటెంపుల్, బీఎస్‌రెడ్డి, చౌరస్తా, వెంకటేశ్వరస్వామి టెంపుల్, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శ్రీరాంస్కూల్, ఎమరాల్డ్ గార్డెన్, చర్చ్ విలేజ్, సుమధుర అపార్ట్‌మెంట్స్, గౌలిదొడ్డి విలేజ్, అపర్ణ షగ్రిల్లా, కేశవ్‌నగర్, జయభేరి 4వ ఫేజ్, ఖాజాగూడ మెయిన్‌రోడ్, ఏపీ అట్లాంటిక్ అపార్ట్‌మెంట్స్, వీకర్ సెక్షన్ కాలనీ, ఖాజాగూడ విలేజ్, ఓక్రిడ్జ్ స్కూల్, సాయి ఐశ్వర్య కాలనీ, ఖాజాగూడ, ఘనశ్యామ్, నిహారికా రెసిడెన్సీ, సాయి వైభవ్ కాలనీ, అశోక్ బిల్డర్స్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

శేరిలింగంపల్లి: విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ఫీడర్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు నల్లగండ్ల ఏఈ వెంకట్‌నారాయణరెడ్డి తెలిపారు

- 11 కేవీ ఎన్‌టీఆర్‌నగర్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు గోపన్‌పల్లి తండా, గోపన్‌పల్లి, ఎన్‌టీఆర్ నగర్‌లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.
- 11కేవీ నేతాజీనగర్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు నేతాజీనగర్, డాక్టర్స్ కాలనీ ఏరియాల్లో..
- 11 కేవీ సాయిరాం నగర్ కాలనీ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.30 గంటల నుంచి 11 గంటల వరకు సాయిరాంనగర్ కాలనీ, డైమండ్ హైట్స్ కాలనీల్లో..
- 11 కేవీ దూబే కాలనీ ఫీడర్ పరిధిలో.. ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల వరకు దూబే కాలనీ పరిసర ప్రాంతాల్లో ..
- 11 కేవీ జవహర్ నవోదయ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.30 గంటల నుంచి 11 గంటల వరకు నల్లగండ్ల హుడా కాలనీ, జవహర్ నవోదయ పరిసర ప్రాంతాల్లో ..
- 11 కేవీ లక్ష్మీవిహార్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10 గంటల నుంచి 10.30 గంటల వరకు లక్ష్మీవిహార్ కాలనీ, నల్లగండ్ల విలేజ్, డాక్టర్స్ కాలనీల్లో ..
- 11 కేవీ నల్లగండ్ల హుడా కాలనీ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3గంటల నుంచి 3.30 గంటల వరకు నల్లగండ్ల హుడా కాలనీలో..
- 11 కేవీ ఎపిస్టిమో గ్లోబల్ స్కూల్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల వరకు ఎపిస్టిమో గ్లోబల్ స్కూల్ ఏరియా, సాధన స్కూల్, నల్లగండ్ల హుడా కాలనీల్లో ..
- 11 కేవీ లేక్‌వ్యూ ఫీడర్ పరిధిలో.. ఉదయం 11.30 గంటల నుంచి 12 గంటల వరకు లేక్‌వ్యూ, నల్లగండ్ల ఏరియాల్లో విద్యుత్ ఉండదని ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు.

చందానగర్ సెక్షన్ పరిధిలో..

చందానగర్: చందానగర్ సెక్షన్ పరిధిలోని హఫీజ్‌పేట్, మదీనాగూడ, పాపిరెడ్డి సబ్‌స్టేషన్‌ల పరిధిలోని 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ దీప్తి పేర్కొన్నారు.

- వైశాలీనగర్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.00 గంటల నుంచి 4.00 వరకు వైశాలీనగర్, ఏపీజీఓ కాలనీ ప్రాంతాలలో..
- ప్రేమ్ నగర్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.00 గంటల 10.30 వరకు ప్రేమ్‌నగర్, న్యూ హఫీజ్‌పేట్ ఏరియాలలో..
- హఫీజ్‌పేట్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.00 గంటల నుంచి 4.00 గంటల వరకు వినాయక్ నగర్, ప్రకాష్‌నగర్ ఏరియాలలో..
- ఆర్టీసీ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు ఆర్టీసీ కాలనీ, మదీనాగూడ, ల్యాండ్ మార్క్ ప్రాంతాలలో ..
- గణేష్ టెంపుల్, మార్తాండనగర్ ఫీడర్ల పరిధిలో.. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 4.00 గంటల వరకు మార్తాండనగర్, న్యూ హఫీజ్‌పేట్, హనీఫ్ కాలనీ, గణేష్ టెంపుల్ ఏరియాలలో విద్యుత్ ఉండదన్నారు.

హఫీజ్‌పేట్ సెక్షన్‌లో..

హఫీజ్‌పేట్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 3.00 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఓల్డ్ హఫీజ్‌పేట్, సాయినగర్, యూత్ కాలనీ, వార్డు ఆఫీస్, గ్రీన్ బావర్చి ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు.

- మాధవనగర్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.30 గంటల నుంచి 11.00 గంటల వరకు జీఎస్‌టీ ఆఫీస్ దగ్గర ఏరియాలలో..

తారానగర్ సెక్షన్ పరిధిలో..

తారానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో.. శాంతినగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12.00 వరకు సబ్‌స్టేషన్ దగ్గర, శాంతినగర్, రఘుపతిరెడ్డి ఇంటి దగ్గర, కడిమి ఆసుపత్రి, హుడా కేఫ్ మెయిన్ రోడ్డు దగ్గర ఏరియాలలో విద్యుత్ ఉండదని ఏఈ సుమన్ పేర్కొన్నారు.

- ఆర్టీసీ కాలనీ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 వరకు సాయిబాబా టెంపుల్ దగ్గర, ఎంఎంటీఎస్ ట్రాక్ రోడ్డు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

చిన్నారికి అరుదైన శస్త్రచికిత్స

మాదాపూర్: అరుదైన శస్త్రచికిత్స చేసి చిన్నారి ప్రాణాలను కాపాడారు వైద్యులు. మాదాపూర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో శుక్రవారం శస్త్రచికిత్సకు సంబంధించిన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విదేశీ చిన్నారి (7) ఖాజాకు మెదడులో ట్యూమర్ ఉన్నట్టు గుర్తించిన డాక్టర్లు శస్త్ర చికిత్స చేసి తొలగించినట్టు తెలిపారు. చిన్నారి ఆరోగ్యం మెరుగుపడేందుకు పోస్ట్ ఆపరేటివ్ పిల్లల ఐసీయూ (పీఐసీయూ)లో ఉంచినట్టు తెలిపారు. మైక్రోలెవల్ మానిటరింగ్, వెంటిలేటరీ మద్దతు, న్యూరో ప్రొటెక్షన్ చికిత్స అందించినట్టు తెలిపారు. డాక్టర్లు రవీందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



గచ్చిబౌలి: గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయదుర్గం సర్వే నంబర్ 83లోని నాలెడ్జి సిటీ ఆర్ఎంజడ్ సమీపంలో వాహనం ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి (35–40) అక్కడికక్కడే మృతి చెందాడు. శుక్రవారం రాత్రి 2.30 గంటల సమయంలో నడుచుకుంటూ వెళుతుండగా వాహనం ఢీ కొట్టిందని, సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. సమీప ప్రాంతాలలో నిర్మాణ సంస్థల్లో పని చేసే కూలీ అయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సంబంధిత వ్యక్తులెవరైనా ఉంటే 8331013199, 8712663121 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం నిర్వహించిన డ్రైవ్‌లో 15 మందిని పట్టుకున్నట్లు చెప్పారు.పట్టుబడిన వాహనదారులను శుక్రవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా ఒక్కరికి రూ.1500, మరో ఆరుగురికి రూ. వెయ్యి జరిమానా, అదేవిధంగా మరో ఆరుగురికి రూ.500, ఇద్దరికి రూ.2 వేల చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.